# మునిపల్లే రాజు సాహిత్యం ఆదర్శనీయం



జాతీయ సదస్సులో ఆవిష్కరణలు చేస్తున్న సలహా మండలి సభ్యులు

పెనుగొండ: మునిపల్లే రాజు కథలు, రచనలు, తరువాత తరం వారికి ఆదర్శనీయమని తెలుగు సాహితీ అకాడమీ సలహా మండలి సభ్యులు మృణాళిని అన్నారు. శనివారం పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాలలో కేంద్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో తెలుగు విభాగం నిర్వహించిన జాతీయ సదస్సులో ఆమె పాల్గొన్నారు. మునిపల్లె కథలను, వారి రచనలను పాఠ్యాంశాలుగా చేర్చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐఏఎస్ అధికారి, తెలుగు రచయిత వాడ్రేవు చిన వీరభద్రుడు మాట్లాడుతూ మునిపల్లే రచనల్లో మానవీయ కోణం, ఆత్మ దర్శనం కనిపిస్తుందన్నారు. విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థి స్థాయి నుంచి పుస్తక పఠనంతో ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు, మునిపల్లే రాజు కుమార్తె కె.లక్ష్మీ ప్రసన్న, కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు టి.నాగిరెడ్డి, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.